
క్రైస్తవ మాసపత్రిక
క్రీ పా వా క్య ము
www.preachers
మార్చి
2024

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. క్రైస్తవ నీతి - కె.జి. కుమార్

2. అతిశయము PRIDE - డి. శ్రీధరరావు

3. క్రైస్తవుడా నీవు దేవునితో నడుచుచున్నావా? - పి. చంద్రశేఖర్

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 125 - కె. సంధ్యారాణి

5. ప్రసంగ వ్యాసము-నేను నా దాతృత్వము - కె.జి. కుమార్


## OWNERSHIP INFORMATION:


| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 6309686167

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.com

# క్రీస్తువాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 27 | మార్చి 2024 | సంచిక 3


## క్రైస్తవ నీతి

దేవుడు (అనగా యెహోవా, వాక్యము, పరిశుద్ధాత్ముడు) వారి చిత్తమును జరిగించుటకు వారు ఒక బేసిక్ విధానములో ముందుకు సాగిరి. ఆ పనినే దేవుడు లేక (వారి)అనంత జ్ఞానముతో వారి దయాపూర్వక సంకల్పమునుబట్టి ముందుగా చేసిన నిర్ణయంబట్టి యుగములలో వారి,వారి పనిని చేయుటను దేవుని గ్రంథములో బోధించుట మనము చూచుచున్నాము. “మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోకవిషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటునుబట్టి, ఆయన తన దయాసంకల్పము చొప్పున తన చిత్తమునుగూర్చిన మర్మమును మనకు

తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను. ఈ సంకల్పమునుబట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమిమీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలోతాను నిర్ణయించుకొనెను. మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయనయందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్తకార్యములను జరిగించు చున్నాడు. మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు" (ఎఫె. 1:3-14) దీనినే అనాది సంకల్పముగా మనము గ్రహించుచున్నాము.

అయితే అనాది సంకల్పముయొక్క కాలచక్రము అలాగు తిరుగుచుండగా యుగములు, సంవత్సరములు దేవుని కాలమహిమలో నరులు రావడము వారి వారి కార్యములు సాగించుటకు కొద్ది సం॥లు భూమిపైన నుందురు. వీరిలో నీతిమంతులను దేవుడు తన పక్షమునకు చేర్చుకొనుచూ, నీతిమంతులకు వారు, వారికి యుగ సంబంధము సహాయము చేయుటను గమనించుచున్నాము.

భూమిపైన నీతి వేరు, పరలోకపు నీతి వేరు. భూసంబంధమైన నీతి తమ విధానములో ఆలోచించి కార్యము చేయుట మరియు వారి, వారి పితరుల ఆచారములను ముందుకు నడచుచూ ఒక నీతిని స్థాపింతురు, అది పరసంబంధమైనది కాదు, మానవుడు తనకు నష్టము కలగనంతవరకు ఒక నీతిని, నష్టము కలుగునను సమయములో దుర్నీతిని నీతిగా ఎంచి ఎదుటవారిని నష్టపరచును. అయితే దేవుని నీతి గూర్చి మనము ఆలోచన చేసినప్పుడు ఒక వ్యక్తి దేవుని నీతిని గలిగియున్నప్పుడు ఇలాగు ఆలోచన చేయును "యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచు హృదయ పూర్వకముగా నిజము పలుకువాడే. అట్టివాడు నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడు చేయడు తన పొరుగువానిమీద నింద మోపడు అతని దృష్టికి నీచుడు అసహ్యుడు అతడు యెహోవాయందు భయభక్తులు గలవారిని సన్మానించును అతడు

ప్రమాణము చేయగా నష్టము కలిగినను మాట తప్పడు. తన ద్రవ్యము వడ్డికియ్యడు నిరపరాధిని చెరుపుటకై లంచము పుచ్చుకొనడు ఈ ప్రకారము చేయువాడు ఎన్నడును కదల్చబడడు" (కీ. 15:2-5). "దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును. అతడు చేయునదంతయు సఫలమగును" (కీ. 1:1-3).

దేవుని (వారి) నీతి పైన వారు నిర్మాణితులు కాబట్టి వారు నీతి న్యాయములపై సింహాసనరీతులై యుండి పాలించుచున్నారు. వారు మానవ నీతిలో కాక వారి అనాది సంకల్పములో నిర్మాణము చేయబడి నీతితో మనుష్యులకు తీర్పు తీర్చును "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును"(హెబ్రీ 9:27), "మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను-ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములకు ముద్ర వేయవలదు; కాలము సమీపమైయున్నది; అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము, అపవిత్రుడైనవాడు ఇంకను అపవిత్రుడుగానే యుండనిమ్ము, నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము. జీవవృక్షమునకు హక్కుగలవారై, గుమ్మములగుండ ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు. కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపట నుందురు. ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియలచొప్పున ప్రతివాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది. నేనే అల్ఫాయు ఓమెగయు, మొదటివాడను కడపటివాడను, ఆదియు అంతమునై యున్నాను" (ప్రక. 22:10-15).

ఇక భూరాజుల నీతిని మనము ఆలోచించినా రాజు తానేది చేయునో అదే నీతిగా ఎంచును. అలాగునే మానవ నీతి కూడ వారికి లాభకరములైన వాటిని నీతిగా ఎంచుకొందురు. లిక్కర్ వ్యాపారము, పొగత్రాగుట, జూదము, రాజ్యాంగపరముగా అమ్ముచున్నారు, మరలా త్రాగుట, పొగత్రాగుట, ఆరోగ్యమునకు హానికరము అని

వాటిపై వ్రాయుదురు, త్రాగుబోతులను శిక్షింతురు, ఇంటిలో త్రాగాలి గాని వీధిలో త్రాగరాదు అను చట్టములు చేయుదురు. ఓటుహక్కు మానవుని జన్మహక్కు అని చెప్పి 5 లేక 10 వేలకు అమ్ముతారు దానికి రాజకీయ పార్టీలు అన్యాయపు సిరిని ప్రోగుచేసి చట్టాన్ని చాటువేసిన ధనముతో ఓటును కొని ప్రజాస్వామ్యము చట్టబద్ధము అని బోధలు చేయుట ఏశావు జ్యేష్ఠత్వపు హక్కును అమ్ముకొన్నట్లుగా నేడు క్రైస్తవులు ఓటుహక్కును అమ్ముకొనుచున్నారు ఇది నీతియా? దుర్నీతియా, ఓటును కొన్నవాడికి ఓటు అమ్మినవాడు 5 సం॥లు బానిసత్వము చేయుట మనము చూచుట లేదా? ఎందుకనగా హత్యలు, వ్యభిచారులు, త్రాగుబోతులు, మోసగాళ్ళు పాలించు ప్రజలు కూడా అట్టివారే కదా!

అయితే నీతిమంతులు వర్ధిల్లుదురు అన్న దేవుని నీతిని ఈ లోకవాసులు చూడలేరు, వారి మనోనేత్రములు మూయబడినవి గాన సత్యదేవుని చూడలేక చీకటి దేవుళ్ళను, నల్లని ఆకారములను చూచుటకు వారికి కన్నులు గలవు.

ఒక విషయము లోకము తెలుసుకొనలేకపోవుచున్నారు, క్రైస్తవులు శాంతికాముకలు, సహనమూర్తులు, కొట్టినవారిని కొట్టరు, తిట్టినవారిని తిట్టరు దుర్నీతి, దుష్టత్వమునకు దూరముగా నుందురు, అంతే కాదు దుర్జనులైన తమ రాజకీయ నాయకుల కొరకు ప్రార్థించి వారిని మంచిగా ప్రభుత్వము చేయునట్లు దేవుని కోరుకొందురు. క్రైస్తవులు దేశ క్షేమము కొరకు ప్రార్థించువారుగా నున్నారు.

క్రైస్తవులు తమ దేవుని గూర్చిన భయము భక్తి గలిగి దేశ రాజకీయములలో పాలుపొందుట అవసరము. మన దేవుడైన యెహోవా నీతిన్యాయములపై ఆసీనుడును "మేఘాంధకారములు ఆయనచుట్టు నుండును నీతి న్యాయములు ఆయన సింహాసనమునకు ఆధారము. అగ్ని ఆయనకు ముందు నడచుచున్నది అది చుట్టునున్న ఆయన శత్రువులను కాల్చివేయుచున్నది" (కీ. 97:2-3) సంగతిని గ్రహించవలెను. అన్యాయస్తులు ఆయన రాజ్యమునకు వారసులు కానేరరు అన్నది తెలుసుకొని తమ్మును తాము ప్రతివిధమైన దుర్నీతి నుండి వైదొలగాలి.

క్రైస్తవులు దేవుని వెదకువారు గాన వారు ఇతరులకు హాని చేయరు అందుగాను "యెహోవా ధర్మశాస్త్రము ననుసరించి నిర్దోషముగా నడుచుకొనువారు ధన్యులు ఆయన శాసనములను గైకొనుచు పూర్ణహృదయముతో ఆయనను వెదకువారు

ధన్యులు. వారు ఆయన మార్గములలో నడచుకొనుచు ఏ పాపమును చేయరు నీ ఆజ్ఞలను జాగ్రత్తగా గైకొనవలెనని నీవు మాకు ఆజ్ఞాపించియున్నావు. ఆహా నీ కట్టడలను గైకొనునట్లు నా ప్రవర్తన స్థిరపడి యుండిన నెంత మేలు. నీ ఆజ్ఞలన్నిటిని నేను లక్ష్యము చేయునప్పుడు నాకు అవమానము కలుగనేరదు. నీతిగల నీ న్యాయవిధులను నేను నేర్చుకొనునప్పుడు యథార్థహృదయముతో నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను" (కీ. 119:1-7).

అయితే నీతి అగ్నివలే ప్రజ్వరిల్లును సూర్యునికన్నా ప్రకాశమానమైనది ఒకవేళ దుర్నీతి నీతి పైన పడినప్పుడు దానిని అది దహించబడుతుంది అంతేకాదు అబద్ధమాడు నాలుకను తంగేడు నిప్పులతో కాల్చివేయబడును (కీ. 120).

## అతిశయము PRIDE

డి. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

ముఖ్యవచనము:- కీ. 20:7, యిర్మీయా 9:23-24

పరిచయము:- ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. ఈ నెల పాఠ్యాంశము అతిశయము. కీర్తన 20:7 వచనమును మనము గమనించినట్లయితే దావీదు చెప్పిన ప్రకారము ఇశ్రాయేలు దేశముల ప్రక్కగా ఉన్న దేశములన్నియు రథములు, గుఱ్ఱములు, సైన్య సమూహము, బంగారము, వెండి విస్తారమైన ధనము కలిగిన దేశములు కనుక వాటి అతిశయము చాలా ఎక్కువగా ఉండేది. కావున దావీదు ప్రార్థన చేసే ప్రకారము మనమైతే మన దేవుడైన యెహోవా నామమునుబట్టి అతిశయపడుచున్నాము అని చెప్పుచున్నాడు.

### I. వేటినిబట్టి అతిశయించకూడదు (యిర్మీ. 9:23-24):-

1) జ్ఞాని తన జ్ఞానమునుబట్టి అతిశయించకూడదు (23వ)

2) శూరుడు తన శౌర్యమునుబట్టి అతిశయించకూడదు

3) ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమునుబట్టి అతిశయించకూడదు

యెహోవాయే జ్ఞానమిచ్చువాడు, యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు మూలము. శౌర్యమును, ఐశ్వర్యము యెహోవావలనే కలుగును. బుద్ధి

జ్ఞానము సర్వసంపదలు క్రీస్తుప్రభువునందు గుప్తములై యున్నవి (కొల. 2:3). కావున వీటినిబట్టి అతిశయించాలి.

II. దేనినిబట్టి అతిశయించాలి:- భూమిమీద కృప చూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవానుబట్టి అతిశయించాలి (24వ).

1) కృప చూపుచు అనగా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనలను రక్షించుట (తీతు 2:11).

2) నీతి అనగా యేసుక్రీస్తు దేవుని నీతియై యున్నాడు (1 కొరి. 1:31)

3) న్యాయములు అనగా ఆయన వాక్యము (యోహా. 17:17)

4) గ్రహించి పరిశీలనగా దేవుని తెలుసుకొనుటనుబట్టి అతిశయించవలెను.

5) అట్టివారియందు దేవుడు ఆనందించువాడై యున్నాడు.

6) ఆయన స్థాపించిన సంఘమునుబట్టి, నిబంధననుబట్టి అనుగ్రహించిన పాపక్షమాపణనుబట్టి, కలుగబోవు నిత్యజీవమునుబట్టి అతిశయించు. దీనిని దేవుడు అన్యజనులకు అనుగ్రహించడు. క్రైస్తవుడైన వాడే యోగ్యుడు వాటినిబట్టి అతిశయించాలి.

III. అతిశయించిన కొంతమంది వ్యక్తులు:-

1) బబులోను రాజైన నెబుకద్నెజరు అతిశయము (దాని. 4:30,33,34,37) తన బబులోను మహానగరమును గూర్చి అతిశయించెను కనుక అతడు పశువులవలే 7 కాలములు అడవిలో జంతువువలే గడ్డి మేసెను.

2) బెల్షస్సరు కూడా తనకు కలిగిన పదవినిబట్టి అతిశయించెను (దాని. 5:20,22,23). తన తండ్రివలే మనస్సున అతిశయించెను కనుక దేవుడు తన ప్రభుత్వమును లెక్కించి ముగించెను.

3) మోయాబీయులు అతిశయించిరి (యిర్మి. 48:29).

4) రాజైన హేరోదు సింహాసనముమీద కూర్చుని ఉపన్యాసములు చేయగా మనుష్యులు అతనిని పొగడగా దేవుని మహిమపర్చలేదు అందువలన ప్రభువు దూత అతనిని మొత్తెను గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను (అపొ.కా. 12:21-22).

IV. నీవు వేటినిబట్టి అతిశయపడుచున్నావు:-

1) పౌలు అయితే తనకు కలిగినవాటినిబట్టి అతిశయించలేదు (గల. 1:14-16).

2) దీనుడైన సహోదరుడు తనకు ఉన్న ఉన్నత దశయందు అతిశయపడాలి (యాకో. 1:9, 3:14)

3) ధనవంతుడైన సహోదరుడు తనకు కలిగిన దీనదశయందు అతిశయించాలి.

4) సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుట మంచిది కాదు (ఫిలి.3:19).

5) డంబములయందు అతిశయపడుచున్నారు(యాకో.4:16) ఇట్టి అతిశయము చెడ్డది.

6) క్రీస్తునందు అతిశయము కలుగునట్లు పౌలు దినదినము చనిపోవుచున్నాను అని చెప్పుచున్నాడు ( 1 కొరి. 15:31).

7) ప్రతివాడు తాను చేయు పనినిబట్టి అతిశయించవలెను (గల. 6:4).

కావున ప్రభువునందు ప్రియసహోదరుడా ఈ లోకసంబంధమైన ధనము, బలము, ఆస్తిపాస్తులు, పేరుప్రఖ్యాతలు, అందచందములుబట్టికాక ప్రభువైన యేసుక్రీస్తునందు కలుగబోవువాటినిబట్టి అతిశయించు అప్పుడు ప్రభువుచేత నీవు యోగ్యముగా యెంచ బడుదువు. కావున నీవు క్రీస్తును అంగీకరించకపోతే నీ అతిశయము లోకపరముగా ఉండును కనుక సువార్తను విని, విశ్వసించి, మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందుము. అప్పుడు రక్షింపబడుదువు నీకు అతిశయము కలుగును. అందరికి వందనములు.

## క్రైస్తవుడా నీవు దేవునితో నడుచుచున్నావా?

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రియమైన కృపావాక్యము పాఠకులకు వందనములు ఈ పత్రిక ద్వారా మీతో దేవుని వాక్యమును పంచుకొనే అవకాశము నాకు అనుగ్రహించిన దేవునికి నా కృతజ్ఞతలు. క్రైస్తవుడు అనగా క్రీస్తును ధరించినవాడు, క్రీస్తుయొక్క అడుగుజాడలను అనుసరించువాడని అర్ధము. క్రైస్తవుడను నామము బహుశ్రేష్టమైనది. క్రైస్తవుడు తన అనుదిన జీవితములో దేవునితో నడుచుట ఒక భాగమై యుండవలెను. దేవునితో నడుచుట అనగా దేవుడిచ్చిన ఆజ్ఞలను గైకొనుట ఆయన చెప్పినవన్నియు చేయుట. పాతనిబంధన కాలములో దేవునితో నడచినవారు కలరు. 1) నోవహు 2) హనోకు 3) అబ్రహాము (ఆది. 6:22, 7:5, ఆది. 5:21-24, హెబ్రీ 11:5-7,8) క్రైస్తవునిగా నీ

నడక లేక నడత ఎట్లున్నది నడత అనేది ఒక వ్యక్తియొక్క ప్రవర్తనను గూర్చి తెలియజేయుచున్నది. ఈనాడు అనేకులు దేవునితో నడచుట లేదు కొందరు రాజకీయ నాయకుల వెనుక, దుష్టలక్షణములు కలిగిన నాయకులతో నడుచుచున్నారు. దివ్యమైన దేవుని సేవను విడిచి రాజకీయ పదవులను ఆశించి పదవుల కొరకు ప్రాకులాడుచున్నారు. "మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడచుకొనుడి" (ఎఫె. 4:2-3).

## క్రైస్తవుని నడకలు

1. **సంపూర్ణ విధేయతగల నడక** (ఎఫె. 2:1-2) "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము" (హెబ్రీ 11:6) ఒక రైతు ప్రకృతి నియమమును అనుసరించి వ్యవసాయం చేసినపుడు అప్పుడతడు పొలము పంటను భుజించును. ప్రారంభములో దేవుడు వెలుగుకమ్మని ఆజ్ఞాపించెను ఆయన ఆజ్ఞాపించిన వెంటనే వెలుగు కలిగెను. అనగా వెలుగు దేవుని ఆజ్ఞలకు లోబడెను. యేసుక్రీస్తు సశరీరుడుగా ఉన్నప్పుడు గాలిని, తుఫానును గద్దింపగానే అవి ఆయన మాట విని మిక్కిలి నిమ్మళమైనవి. కాని దేవుడు మానవునితో మాట్లాడితే మానవుడు లోబడుట లేదు / విధేయత చూపుట లేదు. "అబ్రహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి .... మరియు ఎక్కడికి వెళ్ళవలెనో అది ఎరుగక బయలువెళ్ళెను" (హెబ్రీ 11:8). మోషే దేవుడు తనకాజ్ఞాపించిన వాటినన్నిటిని చేసెను, (నిర్గమ 40:16) ఆ ప్రకారమే చేసెను. "దేవుని కుమారుడైన క్రీస్తు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను" (హెబ్రీ 5:7-8). ప్రియమైనవారలారా లోబడుటద్వారా ఆశీర్వాదములు కలుగును అను విషయమును మీరు జ్ఞాపకముంచుకొనవలెను.

2. **సత్క్రియలు అను నడక:-** (ఎఫె. 2:10) క్రియలు లేని విశ్వాసము మృతము (యాకోబు 2:25) ఒక వేదాంతి ఇలాగు చెప్పెను. ఈ లోకములో రెండు పర్వతములు కలవు ఒకటి విచారం, శ్రమలు, మరియు నిరాశ అను పర్వతం మరొక పర్వతమేమనగా సమాధానం, సంతోషము, ఆనందము అను పర్వతము. కాబట్టి మనము సమాధానము అను పర్వతముమీద సత్క్రియలు చేయుచూ నడువవలెను (మత్త. 5:16).

3. **పిలువబడిన పిలుపునకు తగిన నడక:-** (ఎఫె. 4:3) ఈ రోజులలో చాలామంది

పిలువబడిన పిలుపుకు తగినట్లుగా నడచుకొనుటలేదు. కొందరు మాట్లాడటం అంటే చాలా తేలికగా, చులకనగా భావింతురు. మాటలే కదా అని అనుకొందురు. కొందరి జీవితాలను మనము గమనిస్తే వారి మాటలు పాలమీది మీగడవలె కమ్మగా మాట్లాడుదురు. వారి జీవితము విరిగిన పాలవలె ఉండును. మరికొందరు క్రైస్తవులు దేవదూతలవలె మాట్లాడుదురు దయ్యాలవలె జీవింతురు. ప్రియులారా మన పిలుపు ఉన్నతమైన పిలుపు. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు మనలను పిలచెను కనుక దేవుని కుమారులుగా, కుమార్తెలుగా ఆయనకు తగినట్లుగా నడుచుకొనవలెను.

**4. అన్యజనులు నడుచుకొనునట్లు నడుచుకొనవలదు:-** (ఎఫె. 4:17) మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? విగ్రహారాధికులు చేయు పనులు మనము చేయకూడదు. జాతకములు, ముహూర్తములు మొదలగువాటిని ఆచరించకూడదు (2 కొరి. 6:14-18). దుష్టుల సాంగత్యము పరిశుద్ధుల జీవితమును పాడుచేయును.

**5. ప్రేమ కలిగి నడచుకొనుడి:-**(ఎఫె.5:2) ఆదిమ సంఘములోని క్రైస్తవులు ఒకరినొకరు ప్రేమించుకొనుట మిక్కిలి ఆశ్చర్యము కల్గించును. మొదటి శతాబ్దపు క్రైస్తవులవలె మనము ఒకరినొకరు ప్రేమించబద్ధులమై యున్నాము (యోహా. 13:34-35).

**6. వెలుగు సంబంధులవలె నడచుకొనుడి:-** (ఎఫె. 5:8-10) దేవుడు వెలుగై యున్నాడు ఆయనయందు చీకటి లేదు. దేవుని వాక్యము మనకు వెలుగునిచ్చును. నీ హృదయములో వాక్యము ఉన్నచో నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారై అందు నడుచుకొనము. దేవుని వాక్యము మన పాదములకు దీపమును, మన త్రోవకు వెలుగై యున్నది (కీ. 119:105).

**7. అజ్ఞానులవలె కాక జ్ఞానులవలె నడుచుకొనుడి:-** ఈ లోకముయొక్క కనుదృష్టి మనమీద నుండును. ఈ లోకస్థులు బైబిల్‌ను చదువరు నిన్ను నన్ను చదివెదరు అనగా మన ప్రవర్తనను గమనించెదరు. ప్రియమైన సహోదరి సహోదరులారా మనము అందరము చదువుకొనే ఒక పత్రికవలె ఉండవలెను. మన నడక, నడత సరిచేయువాడు దేవుడు కనుక మనము క్రీస్తు అడుగు జాడలలో నడచి ఆశీర్వదించబడుదము గాక! మీకు శుభములు కల్గును గాక. మీకందరికి వందనములు.

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!–125

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు. గత నెలలో మనం తృప్తికలిగియుండుటను గూర్చి కొన్ని విషయములను నేర్చుకొనియున్నాము. ఈ నెల సంచికలో కూడా మరి క్లుప్తంగా తృప్తికలిగియుండుటను గూర్చి నేర్చుకుందాము.

నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు(మత్త.5:6).

ప్రియులారా ప్రభువు అంటున్న మాటలను చూడుడి. మనము నిజముగా ఆత్మసంబంధులమైన యెడల నీతికొరకు ఆకలిదప్పికలతో వుంటాము. అంతేకానీ క్షణికమైన ఆహారము కొరకు ఆత్రుతపడము.

సముద్రపుటద్దరిని ఆయనను కనుగొని - బోధకుడా, నీవెప్పుడు ఇక్కడికి వచ్చితివని అడుగగా యేసు - మీరు సూచనలను చూచుటవలన కాదు, గాని రొట్టెలు భుజించి తృప్తిపొందుటవలననే నన్ను వెదకుచున్నారని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. క్షయమైన ఆహారముకొరకు కష్టపడకుడి గాని నిత్యజీవము కలుగజేయు అక్షయమైన ఆహారముకొరకే కష్టపడుడి; మనుష్య కుమారుడు దానిని మీకిచ్చును,ఇందుకై తండ్రియైన దేవుడు ఆయనకు ముద్రవేసియున్నాడని చెప్పెను (యోహా. 6:25-27).

ప్రియులారా ప్రభువువారు ఎంత గొప్పమాటలను జనులతో అన్నారో చూడుడి అది ఈ నాటి క్రైస్తవులమైన మనకును వర్తించును. ఆ రోజుల్లో ప్రభువు వెంబడి చాలామంది జనం ఆయనవెంట వెళితే రొట్టెలు దొరుకుతాయని, వారి కడుపు నింపుకోవచ్చునని ఆశతోనే ఆయనను వెదకేవారు. అంతే కానీ నిత్యజీవమును కలుగజేయు ప్రభువు మాటలను గూర్చి కాదు.

ఈ దినములలో మనము కూడా ఇలాగుననే వున్నాము ప్రియులారా. ఎందుకనగా తరము మారేకొలది క్రొత్త క్రొత్త ఫ్యాషన్‌లు, క్రొత్త క్రొత్త వంటకాలు, రెస్టారెంట్ ఫుడ్స్ , ఒకరికంటే ఒకరుమించి తమ ఇల్లను కట్టుకోవాలని, క్రొత్తరకం కారు ఏది వస్తే దానిని కొనాలని ఇలాగున మన జీవితమంతయు క్షణికమైన వాటికొరకు ప్రాకులాడుచున్నాము. సాతానుడు ఈ లోక ఆశలన్ని చూపి మనల్ని దేవునినుండియు, భక్తిజీవితమును నుండియు దూరపరుస్తున్నాడు. అయితే

ప్రియులారా ఇవన్ని అన్యజనులకు వున్నవి మనకు వద్దా అని మీరు ప్రశ్నించవచ్చు?

అయితే ముందుగా మనం దేవుని పనిని శ్రద్ధగా చేసినప్పుడు మనం అనుకొన్న వాటికంటే కూడా దేవుడు మనకు ఎక్కువగానే ఇస్తాడు ఆ విశ్వాసం మనలో వుండాలి. కొందరు సువార్తికులు చెపుతూ వుంటారు మేము చాలా పేదరికం అనుభవించాము అమ్మగారు కనీసం మూడు పూట్ల తిండికి లేని రోజులు ఎన్నో వున్నవి. కట్టుకొనుటకు ఒక జత బట్టలు తప్ప ఇంకేమి వుండేవి కాదు. మరి ఇప్పుడు దేవుడు మమ్మల్ని దీవించాడు. మేము మంచి ఇల్లుకట్టుకున్నాము. మా పిల్లలు మంచి ఉద్యోగములు చేస్తున్నారు, తిండికి, బట్టకి మాకు కొదువలేదండిని.

ప్రియులారా ఇలాంటి సాక్ష్యం వినినప్పుడు నేనంతగానో సంతోషిస్తాను. ఎందుకనగా దేవుడు ఏమైనా చేయగలడు ఆయనకు అసాధ్యమైనది ఏమైనా వున్నదా? లేదు.

ఉన్నవారిని లేనివాడిగా చేయగలడు, లేనివాడిని ఉన్నవాడిగా చేయగలడు అదంతయు మనము దేవునియెడల చూపించే శ్రద్ధనుబట్టి వుంటుంది.అంతే కానీ ఎప్పుడూ శరీరసంబంధమైన విషయములను గూర్చే ఆలోచించకూడదు. అవన్ని మనదేవుడు చూసుకుంటాడు మనకు ఏమి కావాలో. ప్రభువువారు అంటున్న గొప్ప మాటలను చూడుడి.

అందువలన నేను మీతో చెప్పునదేమనగా - ఏమి తిందుమో యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారముకంటే ప్రాణమును , వస్త్రము కంటె దేహమును గొప్పవి కావా? ఆకాశపక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు;మీరు వాటికంటే బహు శ్రేష్ఠులు కారా? మీలో నెవడు చింతించుటవలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు? వస్త్రములను గూర్చి మీరు చింతింపనేల? అడవిపువ్వులు ఏలాగు నెదుగుచున్నవో ఆలోచించుడి. అవి కష్టపడవు, ఒడకవు అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలోనొకదానివలెనైనను అలంకరింపబడలేదు (మత్త. 6:25-29).

ప్రియులారా ఎంత గొప్పపాఠము ప్రభువువారు ~~ఈ~~ మాటలద్వారా మనకిచ్చారో చూడండి కనుక మనం క్షణికమైన వాటికొరకు ప్రాకులాడక, నిత్యము దేవున్ని మహిమపరుస్తూ ఆ పరలోకము కొరకే దానిని సంపాదించుటకే క్రైస్తవులమైన మనమందరము పాటుపడదాము అప్పుడు దేవుడు మనలనందరిని దీవిస్తాడు.

# నేను నా దాతృత్వము

ప్రసంగ వ్యాసము | కె.జి. కుమార్

**మూలవాక్యము:**

ధనవంతులగుటకు ఆపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేక యుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును. 1 తిమో. 6:9.

**ముఖ్యఉద్దేశ్యము:**

దాతృత్వము అనగా నాకర్థమైన విధానము దానిని నేను ఏ విధముగా చేయుచున్నాను అనగా గివింగ్, ఛారిటీ, ప్రేమ.

**ఉపోద్ఘాతము:**

1) నేను నా దాతృత్వములో ధనము దాని ప్రభావము సువార్తికుడుగా నాపై ఉండు విధానము. 1 తిమో. 6:9, హబ. 2:9-11, కీ. 49:6,15, మత్త. 6:20
2) ధనము సువార్తికునికి అవసరమే గాని ఎంతవరకు. సామె. 30:8,9
3) నా రక్షణను నేను దేవునికిచ్చుటపై ఆధారపడి ఉన్నదని నేను గ్రహించుచున్నాను.
4) నేను యదార్థముగా ఇచ్చుచున్నానా?
5) నాకు దేవుడు ఇచ్చుచున్న ధనమును సక్రమముగా ఉపయోగించుచున్నానా?
6) దేవుడు నాకిచ్చు దానిలో నుండి ఎంత భాగము ప్రతివారము ప్రక్కకు పెట్టి దానిని ఎలాగు ఎందుకు ఎవరికి ఉపయోగించుచున్నాను.
7) నా బోధనా జీవితములో నేను యెరిగియున్నది ఏమనగా మంచి ఫలములు ఫలింపని చెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. మత్త. 3:10

**చర్చనీయాంశము:**

I. Giving to God means offrings, resources and abilities

1. నేను నా దేవునికి ఇచ్చు విధానము. మత్త. 6:1-4
   - ఎ) కనబడవలెనని గాక
   - బి) మనుష్యుల ఘనత కొరకు గాక
   - సి) వేషధారులవలె గాక
   - డి) నేనిచ్చునప్పుడు రహస్యముగా ఇచ్చెదను ఎందుకనగా హృదయములను పరిశీలించువాడు ఆయనే.
   - ఇ) వర్థిల్లిన కొలది ఇచ్చుట నేను చూచుచున్నాను. 1 కొరి. 16:1-2, this is measure of my giving to God.

ఎఫ్) ఇష్టపూర్వకముగా. 2 దిన. 29:3

జి) నేను ఉత్సాహముగా ఇచ్చెదను. 2 కొరి. 9:7

హెచ్) నేను ధారాళముగా నా ఔదార్యమును చూపెదను. 2 కొరి. 9:6-9

జె) అభివృద్ధి పొందిన కొలది. మలాకీ 3:10

II. నాకు ఉదాహరణగా ఉన్న నా పూర్వీకులు

1) ఇశ్రాయేలీయులు. నిర్గ. 35:21-29

2) ఇశ్రాయేలీయుల యువరాజులు. సంఖ్యా. 7:2-28

3) పేద విధవరాలు. లూకా 21:2-4

4) మాసిదోనియా సంఘములు. 2 కొరి. 8:1-6

III. ఇచ్చు విధానము ఇతరులకు ఇచ్చుటలో ఆదర్శవంతమైన మరియు దీవెనగా నేను చూడగలుగుచున్నాను.

1) ఇచ్చుటలో ఇతరుల బాధలను పంచుకొనుచున్నాను. గల. 6:2-4

2) ఇచ్చుటలో నా క్షమా హృదయమును చూపుచున్నాను. 2 కొరి. 2:1-10

3) సహకారుల పేర్లు జీవగ్రంధమునందు వ్రాయబడునని నమ్ముచున్నాను. ఫిలి. 4:1-3

4) ఒకని భారమును ఒకరు పంచుకొనుటగా చూచుచున్నాను. గల. 6:1

5) బ్రతుకువాడను నా కొరకు కాక ప్రభువు నిమిత్తముగా అని గ్రహించుచున్నాను. రోమా 14:1-15

6) తప్పులను వెదకుట దాతృత్వములో సరికాదని తలంచుచున్నాను. మత్త. 70:1-3

IV. కానుకలు

1) నాకు కలిగినవి నేను ధర్మము చేయునప్పుడు నాకన్నియు శుద్ధిగా నుండును. లూకా 11:41, మీకా 6:8

2) నాకు కలినవాటిని అమ్మి ధర్మము చేతును. లూకా 12:33

3) నేను సత్క్రియలందు ఆసక్తి కలిగియుందును. అపొ.కా. 9:36

**ముగింపు:**

1) ఇచ్చుట పుచ్చుకొనుటకంటె ధన్యమని గుర్తించుచున్నాను.

2) ఇచ్చి అభివృద్ధికి పోయినవారు కలరు ఇవ్వక నష్టపోయినవారు కలరని నమ్ముచున్నాను.

3) ఇచ్చి దేవునిని శోధించుట పొందుట కొరకే.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

# అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్ (పురుషులకు మాత్రమే)**
వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం
పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే
విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.500

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

కృప్తా ఫలితము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి
డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.com